TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :23 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.17.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## అసంఘటిత కార్మికుల సంక్షేమానికి కృషి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: దేశంలోని అసంఘటిత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. ఆ దిశగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బలమైన ఆలోచన చేస్తున్నారని తెలిపారు. అసంఘటిత కార్మికుల శ్రమ ఎక్కువని, కానీ వారి ఆదాయం చాలా తక్కువగా ఉంటుందని అన్నారు. అంతేకాక వారికి సరియైన గుర్తింపు ఉండదని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాభవన్‌లో నిర్వహించిన అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసంఘటిత కార్మికుల్లో అణగారిన, వెనుకబడిన సామాజిక తరగతులకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలోని అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అసంఘటిత కార్మికుల సాధక బాధకాలను గతంలో రేవంత్‌రెడ్డి విన్నారని గుర్తు చేశారు. కార్మికుల కష్టాన్ని ముఖ్యమంత్రి గుర్తిస్తారని భరోసా ఇచ్చారు. కార్మికుల శ్రేయస్సు కోసం పార్టీ పరంగా సీఎంతో చర్చిస్తానన్నారు. తర్వాత అసంఘటిత కార్మికులతో సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత అసంఘటిత కార్మిక, ఉద్యోగుల జాతీయ చైర్మెన్ ఉదిత్‌రాజు, వైస్ చైర్మెన్ షేక్ ఇబ్రహీం, ఏఐసీసీ సభ్యులు జెట్టి కుసుమ కుమార్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర చైర్మెన్ కౌశల్ సమీర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ఇన్‌చార్జి ఎస్.జగదీశ్వర్‌రావు తదితరులు హాజరయ్యారు.

మార్వాడీలను వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదు

మార్వాడీలు మనలో ఒకరని వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ ఆవరణలో తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను పరిశీలించా లంటూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీని ఆదేశించామని తెలిపారు. ఎవర్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారో తెలుసుకుంటామని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు. ఈ అంశంపై త్వరలోనే క్లారిటీ వస్తుందన్నారు.

## నేరాన్ని అంగీకరించిన డాక్టర్ నమ్రత!




హైదరాబాద్. అమృత్ తెలంగాణ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కూపీ లాగితే డొంక కదులుతోంది. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సిట్ అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్టు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. అందులోని వివరాలిలా ఉన్నాయి.. నమ్రత విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో దంపతుల నుంచి రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు. ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకునేవారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లలను కొనుగోలు చేశారు. అందుకు ఏజెంట్లకు రూ.3 నుంచి 5లక్షలు ఇచ్చేది. అయితే ఏజెంట్లు మాత్రం బాలింతలకు రూ.50 నుంచి లక్ష వరకు మాత్రమే ఇచ్చేవారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్టు నమ్రత ఒప్పుకొన్నారు. మొదట మహా రాణిపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదైందని, ఆ తరువాత వైజాగ్ టూ టౌన్, గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు, గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైందని, 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చానని నమ్రత అంగీకరించారు.

1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ సెంటర్‌ను స్థాపించిన నమ్రత.. 2007లో సికింద్రాబాద్‌లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించారని అంగీకరించారు. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించారు. నమ్రత రెండో కుమారుడు జయంతి కృష్ణ న్యాయవాదిగా ఉంటూ ఆమెకు సహకరించేవాడని కన్ఫెషన్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారని తెలిసింది. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజరుతోపాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్‌వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ, రిసెప్షనిస్ట్‌గా పద్మ, టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా, నర్సుగా సురేఖ, ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషి యన్‌గా రమ్య ఉన్నారు. విజయ వాడలో డాక్టర్ మధులత, డా. కిషోర్ బాబు, డా.కరుణ కీలకంగా వ్యవహరి ంచారని నమ్రత అంగీకరించింది.

ప్రశ్నిస్తే బెదిరించేవారు

పిల్లలు కావాలనుకునే దంపతులను నమ్రత మచ్చిక చేసుకునేవారు. వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని లక్షలు వసూలు చేశారు. కొనుగోలు చేసిన పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా దంపతులను నమ్మించేవారు. డబ్బులు తక్కువ ఇచ్చారంటూ బాలింతలు ప్రశ్నించినా, ఇటు డీఎన్‌ఏ ద్వారా నిజం తెలుసుకున్న దంపతులు ఎవరైనా గుర్తించి ప్రశ్నించినా వారిని నమ్రత రెండో కుమా రుడు జయంతి కృష్ణ బెదిరించేవాడని తెలిసింది. దాంతో ఇంతకాలం ఈ వ్యవహారం పెద్దగా బయటకు రాలేదు. నమ్రతపై కేసులు నమోదైనా పెద్దగా పట్టించుకోలేదు. సంపాదన కోసం తిరిగి సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లను కొనసాగించింది.

## ఒప్పందం లేకుండానే..



యాంకరేజ్ .అమృత్ తెలంగాణ: అలాస్కా రాష్ట్రంలోని యాంకరేజ్ నగరంలో శుక్రవారం అమెరికా, రష్యా అధినేతలు ట్రంప్, పుతిన్ మధ్య జరిగిన సమావేశం ఎలాంటి ఒప్పందం లేకుండానే ముగిసింది. నగరంలోని సైనిక స్థావరంలో జరిగిన ఈ సమావేశం కోసం దాదాపు దశాబ్ద కాలంలో మొదటిసారిగా రష్యా అధినేత అమెరికాలో పర్యటించారు. 2021 తర్వాత ఇరు దేశాల అధ్యక్షులు ముఖాముఖి సమావేశం కావడం కూడా ఇదే తొలిసారి. తొలుత ముఖాముఖి అనుకున్నారు కానీ చివరకు ఇరు పక్షాలవైపు ముగ్గురు చొప్పున పాల్గొన్నారు. అమెరికా వైపు ట్రంప్‌తో పాటూ విదేశాంగ మంత్రి మార్కో రూబియో, అధ్యక్షుడి దూత స్టీవ్ విట్కాఫ్‌లు పాల్గొనగా రష్యా వైపు పుతిన్‌తో పాటు విదేశాంగ మంత్రి సెర్గి లావ్‌రోవ్, అధ్యక్షుడి సలహాదారు యూరి యుష్‌కొవ్‌లు పాల్గొన్నారు. సమావేశం ముగిసిన అనంతరం ఇరువురు నేతలు సంయుక్త పత్రికా సమావేశంలో పాల్గొన్నారు. ట్రంప్ మాట్లాడుతూ, అనేక అంశాలపై అంగీకారం కుదిరింది. గొప్ప పురోగతే సాధించాం, కానీ లాంఛనంగా ఎలాంటి ఒప్పందం కుదరలేదని చెప్పారు. పుతిన్ మాట్లాడుతూ, ఉక్రెయిన్ భద్రతకు హామీ కల్పించేందుకు అంగీకరించినట్లు చెప్పారు. ఇప్పుడు కుదిరిన అవగాహన శాంతి వైపుగా మార్గం వేసేందుకు దోహదపడుతుందని చెప్పారు. ఘర్షణల నుండి చర్చలకు వచ్చామన్నారు. ఏ సమస్యకైనా పరిష్కారమనేది నిలకడగా, స్థిరంగా వుండాలి, సంక్షోభానికి మూల కారణాలను పరిష్కరించేదిగా వుండాలని అన్నారు. శాంతి ప్రక్రియను దెబ్బతీయడాన్ని ఆపాలని కీవ్‌ను కోరారు.

ఇరువురు నేతలు దాదాపు 12 నిముషాల పాటు విలేకర్ల ముందు నిలుచుని మాట్లాడారు. పురోగతి సాధించినట్లు ఇరువురు నేతలు నొక్కి చెప్పారు, కానీ నిర్దిష్టంగా వివరాలు వెల్లడించలేదు. కాగా చర్చలు సానుకూలంగా సాగాయని తెలిపారు. మాస్కోలో తదుపరి దఫా చర్చలు జరిగే అవకాశం వుంది.

"జరుగుతున్నదంతా మాకు పెద్ద విషాదమే, భయంకరమైన గాయమే", దీనికి స్వస్తి పలికేందుకు రష్యా నిజాయితీగా ఆసక్తితో వుందని పుతిన్ చెప్పారు. అయితే ఈ ఘర్షణలకు గల ప్రాథమిక కారణాలను పరిష్కరించాల్సిన అవసరమైతే వుందని ఆయన నొక్కి చెప్పారు. కానీ, సమస్యలను సృష్టించొద్దని ఉక్రెయిన్‌ను, యురోపియన్ దేశాలను పుతిన్ హెచ్చరించారు.

ఉక్రెయిన్ సమస్యను పరిష్కరించడానికే కాదు, రష్యా, అమెరికాల మధ్య వ్యాపార తరహా, ఆచరణాత్మక సంబంధాలు పునరుద్ధరించడానికి కూడా ఈ సమావేశం ఒక నాందీ ప్రస్తావనగా వుండగలదని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. వాణిజ్యం, ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం,రోదసీ అన్వేషణ, ఆర్కిటిక్ వంటి రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారానికి మంచి అవకాశాలు వున్నాయని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, యురోపియన్ నేతలను కలవనున్నట్లు ట్రంప్ చెప్పారు.

విలేకర్లు ప్రశ్నలు అడగకుండానే నేతలు చెప్పిన వెంటనే పత్రికా సమావేశం ముగిసింది. ఇరువురు నేతలు సమగ్రంగా చర్చల ఫలితాల సారాంశాన్ని చెప్పినందున ఇక మీడియా ప్రశ్నలు అడగడం అనవసరమని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కొవ్ చెప్పారు. దాదాపు మూడుగంటల పాటు చర్చలు సాగాయి.అనంతరం ఇరువురు నేతలు అలాస్కా నుండి బయలుదేరారు.

ఇక జెలెన్‌స్కీదే బాధ్యత

ఈ సమావేశం ముగిసిన వెంటనే ట్రంప్ ఫాక్స్ న్యూస్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ, ఇక కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాల్సింది జెలెన్‌స్కీనే అని ట్రంప్ వ్యాఖ్యానించారు. భూ ఆక్రమణలు, భద్రతా హామీలు వంటి అంశాలు పుతిన్‌తో జరిగిన సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయని సూచనప్రాయంగా చెప్పారు. త్వరలోనే పుతిన్, జెలెన్‌స్కీ, తాను సమావేశమవుతామని చెప్పారు.

## అప్రమత్తంగా ఉండండి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసం నుంచి సీఎం.. ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను మోహరించాలని దిశానిర్దేశం చేశారు. వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదమున్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలనీ, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని సూచించారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదమున్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం చోటుచేసుకోకుండా రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం ఆదేశించారు.

## పేదవాడు ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా సంక్షేమాన్ని అందిస్తా



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అద్దాల మేడలు, రంగుల గోడలు అభివృద్ధి కాదనీ, పేదవాడు తలెత్తుకుని తిరిగేలా పాలన సాగినప్పుడే నిజమైన అభివృద్ధి అని అంబేద్కర్ వ్యాఖ్యానించినట్టుగా తమ సర్కారు పేదల కోసం పనిచేస్తున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ కవి అందెశ్రీ రచించిన 'హాసిత భాష్పాలు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు తమపై పెద్ద బాధ్యత పెట్టారని చెప్పారు. నాలుగు కోట్ల మంది సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. సీఎం పదవి నా చేతుల్లో ఉన్నంత కాలం ప్రజల కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. నాలుగున్నర లక్షల మంది సొంతింటి కల నెరవేరుస్తున్నామనీ, మూడు కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు. రాచరికం నుంచి ప్రజాస్వామ్యంలోకి వచ్చిన ఆనందంలో ప్రజలున్నారని గుర్తు చేశారు. ప్రతి రోజూ ప్రజలతో ఉండే అవకాశం వచ్చిందన్నారు. పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ తెలంగాణ అనీ, 2047 వరకు మూడు ట్రిలియన్ డాలర్ ఎకానమీ తన లక్ష్యమని చెప్పారు. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని కొనియాడారు. ఉద్యమంలో ప్రజలకు ఎంతో మంది కవులు స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. గూడ అంజన్న, దాశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న ఇలా అనేక మంది ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కొందరు నకిలీ ఉద్యమకారులు తామే ఉద్యమకారులమని చెప్పుకుంటూ తిరుగుతున్నారని విమర్శించారు. ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకు అన్ని వేల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణతో పేగు బంధం,పేరు బంధం అన్ని తెంచుకున్నారని విమర్శించారు. దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో అన్నీ కోల్పోయారని అన్నారు. వారు అలా చెప్పుకొని తిరగడానికి కారణం.. నిజమైన ఉద్యమ కారులు ఎవ్వరూ కూడా మేము ఉద్యమకారులం అని చెప్పుకోకవడమేనని తెలిపారు. నిజమైన ఉద్యమకారులంతా గర్వంగా చెప్పుకోవాలని సూచించారు. రాజకీయాల్లో తాను ఎవరినీ శత్రువులుగా చూడననీ, అలా చూడాలన్నా వాళ్ళకి ఆ స్థాయి ఉండాలని తెలిపారు. శత్రువులకు నా గెలుపే అసలైన శిక్ష అని చెప్పారు. తనకు రాజకీయాల్లో శత్రువులెవరూ లేరన్నారు. వ్యక్తిగత పగకోసం తన పదవిని అడ్డం పెట్టుకుంటే తనకన్నా మూర్ఖుడు ఇంకొకరు ఉండరని అభిప్రాయపడ్డారు. తనకు అన్ని చట్ట సభల్లో పనిచేసిన అనుభవం ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీరామ్, అందెశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఖజానా జ్యువెల్లరీ చోరీ నిందితుల అరెస్ట్



చందానగర్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్ చందానగర్‌లోని ఖజానా జ్యువెల్లరీలో దోపిడీ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ వినీత్ శనివారం మీడియాకు వెల్లడించారు. బీహార్‌కు చెందిన దోపిడీదారులు హైదరాబాద్‌లోని బంగారం, వజ్రాల ఆభరణాల దుకాణాలను తుపాకీలతో దోచుకోవాలని ప్లాన్ చేశారు. హైదరాబాద్‌లో వెల్డింగ్ కార్మికుడైన వారి సహచరుడు దీపక్‌కుమార్ సాహా సహాయంతో జులైలో జీడిమెట్లలోని అస్బె స్టాస్ కాలనీలో ఒక ఇల్లును అద్దెకి తీసుకున్నారు. రెండు సెకండ్‌హ్యాండ్ బైకులను కొనుగోలు చేశారు. కొన్ని రోజులుగా చందానగర్‌లోని షోరూంలను పరిశీలించారు. చివరకు ఖజానా జ్యువెల్లరీని ఎంచుకొని దోపిడీకి పాల్పడ్డారు. ఈ ఘటనలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మహారాష్ట్రలో ఆశిష్ కుమార్‌సింగ్‌ను అరెస్టు చేశారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు వీరికి వాహనాలను ఏర్పాటు చేసిన దీపక్‌కుమార్ సాహూను కూడా అరెస్టు చేశారు. వీరి నుంచి దాదాపు 900 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా ఏడు మంది దోపిడీకి పాల్పడినట్టు తెలిపారు. వీరిపై చందానగర్ పోలీస్ స్టేషన్‌లో యుఎస్/11 (2), 115(2), 127(2), 324(3), 310(2), 351(3) బిఎన్‌ఆర్ ఆర్/డబ్ల్యూ సెక్షన్ 25(1-బి), 27(1) ఆయుధ చట్టంలో 890/ 2025లో కేసు నమోదు చేశారు. అభరణాల దుకాణాల నిర్వహణ సంస్థలు పనివేళలో తగిన భద్రత యంత్రాంగాన్ని కలిగి ఉండాలని డీసీపీ సూచించారు. దుకాణాల వద్ద చొరబాటు అల్లారం పానెల్‌ను కలిగి ఉండాలని తెలిపారు. ఎస్ఓటీ, సీసీఎస్, ఎల్ అండ్‌ఓ సిబ్బంది సమిష్టి కృషితో దొంగలను అరెస్టు చేసినట్టు వివరించారు.

# భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పిన ఆడే గజేందర్



పంట పొలాలను పరిశీలిస్తున్న ఆడే గజేందర్



భారీ వర్షంతో ఇల్లు కూలిపోయిన బాధితుల్ని ఓదర్చున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఉదయం నుండి వర్షంలో అధికారులతో కలిసి లోతట్టు ప్రాంతాల్లో తిరిగి ఆడే గజేందర్ ఫోన్ లో మాట్లాడి బాధిత కుటుంబాలను పునరావాసనికి తరిలించిన సిరికొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ వర్షాల కారణంగా సిరికొండ మండలంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పి ప్రభుత్వం నుండి సహాయం అందించే విధంగా చూస్తానని మరియు సిరికొండ పట్టణ కేంద్రంలో అకాల వర్షాలకి లోతట్టు ప్రాంతాల్లో జలమయం అయిన ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో, నీట మునిగిన ఇండ్లను సందర్శించి ధైర్యం చెప్పి, ప్రభుత్వం నుంచి సహాయం అందించే విధంగా చూస్తానని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు ఇచ్చోడ, బోథ్, గుడిహత్నూర్, సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందించిన ఆడే గజేందర్ ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో ఇచ్చోడ పట్టణ పరిస్థితి గురించి తెలుసుకున్న ఆడే గజేందర్ JCB సహాయంతో కాలువలు చేసి, వరదల వాళ్ళ రోడ్లపై చేరిన నీటిని దారులు చేసి మళ్లించిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందించిన ఆడే గజేందర్ భారీ వర్షాల కారణంగా ఇచ్చోడ పట్టణ కేంద్రంలో మరియు బోథ్ పట్టణ కేంద్రం మరియు సాయి నగర్ కాలనీలో, సిరికొండ మండలంలో, గుడిహత్నూర్ పట్టణ కేంద్రంలో వర్షాల కారణంగా ఇళ్లలోకి నీరు రావడం వల్ల, వరదల వల్ల రోడ్లపై నీరు అగడంవల్ల... JCB ల సహాయంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరు వెళ్ళే విదంగా దారులు చేరి, రోడ్ల పై నిలిచిన వరద నీరు వెళ్లేవిదంగా దారి చేయించి ప్రజలకు ధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మరియు ఎప్పటికప్పుడు తనతో ఫోన్లో సమాచారం అందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంటున్న నాయకులకు ధన్యవాదాలు తెలిపారు

# గోదురు గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణుని వేషధారణలోశాంతినికేతన్ స్కూల్ పిల్లలు



శ్రీకృష్ణుని వేషధారణలో ఎడపల్లి వెంకటస్వామి,జగిత్యాల గోపికలు గ్రామ ప్రజలు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 16 మండలంలోని గోదురు గ్రామంలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఇట్టి కార్యక్రమాలు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇదేవిధంగా గ్రామంలో జరుగుతాయని తెలిపారు శ్రీకృష్ణునిగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎడపల్లి వెంకటస్వామి గోపికలుగా జగిత్యాల నుంచి వచ్చినటువంటి కళాకారులు అలరించారు శాంతినికేతన్ పాఠశాల పిల్లలు శ్రీకృష్ణుని వేషాలతో, గోపికల వేషాలతో అలరించారు తర్వాత శ్రీకృష్ణ వేశధారలో ఉన్న వెంకటస్వామి ఉట్టినీ పగలగొట్టి వేడుక చేశారు గోధురూ కలలకు నిలయమని కళాకారులు పుట్టిన గ్రామమని ప్రతి సంవత్సరం అన్ని పండగలని గ్రామ కూడలిలో నిర్వహించి ఘనంగా జరుపుతారని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కోటగిరి వెంకటస్వామి జాజాల జగన్ తాటికొండ పవన్ సినీ నటులు గోధుమ మురళి భూరం సంజీవ్ భూరం నారాయణ కోటగిరి చైతన్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆత్రం సుగుణక్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఉట్నూర్ లో క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు




సుగుణక్క జన్మదిన సందర్భంగా దంపతులకు పూలమాల వేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : టిపిసిసి ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క జన్మదిన వేడుకలు క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వేడుకలకు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై సుగుణక్క శాలువా కప్పి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్ చేసి తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. కార్యక్రమంలో మావల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపూరి చంద్రశేఖర్, గుడిహత్నూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల కరుణాకర్,ఆదిలాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెస్టేండ్ సామా రూపేష్ రెడ్డి, సినియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, రెండ్ల రాజన్న, రాకేష్ సునీల్, విశాల్, సంతోష్, గోవింద్, సోయం విక్రమ్, దినేష్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు

# ఆపత్కాల పరిస్థితుల్లో మేమున్నాం కడెం ప్రాజెక్టు దగ్గర శివంగులు



నిర్మల్ జిల్లా ఎస్పీ

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు, భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని ముఖ్య ప్రాజెక్టులు, ముఖ్యంగా కడెం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో ఏవైనా విపత్కర పరిస్థితులు తలెత్తితే వెంటనే స్పందించేందుకు నిర్మల్ జిల్లా మహిళా ప్రత్యేక బృందం శివంగి పూర్తి స్థాయి సన్నద్ధతతో సిద్ధంగా ఉంది. కొద్ది కాలం క్రితమే ఈ శివంగి బృందానికి బాసర గోదావరి నదిలో ప్రత్యేక రెస్క్యూ శిక్షణ ఇవ్వబడింది. అలల మధ్య, గట్టిగా కొట్టే ప్రవాహంలో కూడా వారు ధైర్యంగా ప్రాక్టీస్ చేశారు. తాడు విసరడం, మునిగిపోయే వారిని పైకి లాగడం, బోట్ల సహాయంతో రక్షణ చేయడం, అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స అందించడం వంటి అంశాల్లో వారిని నిపుణులుగా తీర్చిదిద్దారు. ఈ అనుభవం వల్ల శివంగి బృందం ఇప్పుడు మరింత ఆత్మవిశ్వాసంతో సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతంల్లో ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినా – “మేమున్నాం ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాం” అని ధైర్యంగా చెబుతున్నారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలీ అత్యవసర సహాయం కోసం 100 నంబర్‌కు కాల్ చేయండి: జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



వరద ప్రాంతాలను సందర్శించిన పోలీస్ అధికారులు

జగిత్యాల అమృత్ తెలంగాణ ఆగస్టు 16 జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, స్థానిక పోలీస్ అధికారులు గోదావరి నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు, ప్రధాన రహదారులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు.అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదు అన్నారు .వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయుటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చు అని ఎస్పీ అన్నారు.

# సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ

## నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ. విఠల్ రెడ్డి....



సీఎం సాయనిది చెక్కులను బాధితులకు అదేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా బైంసా ఆగస్టు16 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని దెగం తన నివాసంలో లోకేశ్వరం మండలంలోని నగర్ గ్రామానికి చెందిన సావిత్రి అనే లబ్ధిదారురాలికి 30 వేల రూపాయలు మరియు అదే గ్రామానికి చెందిన సమ్రిన్ బేగం అనే లబ్ధిదారులకి సుమారు 26వేల రూపాయలలి సీఎం సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగింది. చెక్కులు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కులి ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ.విఠల్ రెడ్డి, కి బాధితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ముస్తఫా, మరియు భాదిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఓట్ చోర్ – గద్దె చోడ్ నినాదంతో కాంగ్రెస్ కొవ్వొత్తుల ర్యాలీ

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: నకిలీ, దొంగిలించిన ఓట్లతో బీజేపీ అధికారం చేపట్టిందని, ఇటీవల కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బహిరంగంగా ఆధారాలతో నిరూపించిన క్రమంలో ఆ పార్టీ నేతలను కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ చేసింది. ఇందుకు నిరసనగా కాంగ్రెస్ జాతీయ కమిటి పిలుపు మేరకు శనివారం స్థానిక పార్టీ శ్రేణులు జూపల్లి రమేష్ నేతృత్వంలో పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. మనల్ని మనమే రక్షించుకునే సమయం ఆసన్నం అయిందని అన్నారు. ఇందుకోసం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మ రాంబాబు, నార్లపాటి రాములు, తగరం ముత్తయ్య, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సహాయక చర్యల కోసం టోల్‌ఫ్రీ నంబర్లు – ప్రజలకు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి





జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాలమేరకు శనివారం జిల్లా కేంద్రం లోని సుభాస్ నగర్, తాడిగూడ కాలని వాసులకు మున్సిపాలిటీ ఆద్వర్యం లో పులిహొర ప్యాకెట్ లు అందజేశారు



ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో నానాలు నిండిపోయి రోడ్డు మీద పడుతున్న వర్షపు నీరు




ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో వర్షపు నీరు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో, ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్‌ను మున్సిపాలిటీ టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజలు తక్షణ సహాయం, ఫిర్యాదుల పరిష్కారం కోసం క్రింది నంబర్లకు సంప్రదించవచ్చునని ఆయన సూచించారు:

జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 1800 425 1939

మున్సిపాలిటీ టోల్‌ఫ్రీ నంబర్: 94921 64153

ఈ నంబర్లకు కాల్ చేసి తమ సమస్యలను తెలియజేయడం ద్వారా వెంటనే స్పందనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఇప్పటికే ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, భారీ వర్షాల నేపథ్యంలో ఎవ్వరూ అవసరం లేకుండా బయటకు రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే తగిన జాగ్రత్తలతో బయటకు రావాలని సూచించారు. వర్షం తగ్గే వరకు తగిన భద్రతా చర్యలు తీసుకుంటూ, ప్రభుత్వ సహాయ కేంద్రాల నుండి అందించే సమాచారం, సూచనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# కోహెడ పీహెచ్‌సీని అకస్మికంగా సందర్శించిన కలెక్టర్

కోహెడ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిశనివారం జిల్లా కలెక్టర్ హైమావతి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్, ఇన్ పేషంట్ రిజిస్టర్, ఆరోగ్య మహిళ వ్యాక్సినేషన్ తదితర రిజిస్టర్‌లను పరిశీలించారు.అటెండెన్స్ రిజిష్టర్‌లో ఎలాంటి లీవ్ సాంక్షన్ లేకుండా గైర్హాజరైన సిబ్బంది విజయ, సతీష్ కుమార్‌లపై చర్యలు తీసుకోవాలని అలాగే మెడికల్ లీవ్‌లో ఉన్న ఆయుష్ డాక్టర్ కిరణ్‌కుమారి, లద్నూర్ హిహెచ్‌సీ నుండి డిప్యూటేషన్‌పై వచ్చిన నర్సింగ్ స్టాఫ్




పూజ డిప్యూటేషన్ రద్దు చేసిన తిరిగి వెళ్ళకుండా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నందున తగు చర్య తీసుకోవాలంటూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు.

# కడెం ప్రాజెక్టు పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే, బొజ్జు పటేల్



కడెం ప్రాజెక్టు వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వరద గురించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి శనివారం సాయంత్రం కడెం ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీటి ఇన్ఫో, అవుట్‌ఫ్లోపై కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. గేట్లు ఎత్తిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాజెక్టు భద్రతపై ఎటువంటి లోపం లేకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరద ముప్పు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, కడెం ప్రాజెక్టు నుంచి విడుదల చేసే నీటిపై ప్రజలకు ముందుగానే సమాచారం చేరేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారులు సమన్వయం చేసుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్.
# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.





స్వర్ణ ప్రాజెక్టును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : సారంగాపూర్ మండలంలోని స్వర్ణ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీరు, ఇన్ఫో – అవుట్‌ఫ్లో పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

భారీ వర్షాలతో ప్రాజెక్టులు నిండుతున్నాయి.

జిల్లాతో పాటు మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా స్వర్ణ ప్రాజెక్టుతో పాటు గడ్డనవాగు, కడెం ప్రాజెక్టుల్లో భారీగా వరద నీరు చేరుతోందని కలెక్టర్ వెల్లడించారు. దీంతో ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారని వివరించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రాజెక్టు గేట్లు ఎత్తిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పశువుల కాపరులు, రైతులు, చేపలు పట్టే మత్స్యకారులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని హెచ్చరించారు.

ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి.

వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9100577132 సంప్రదించాలని కలెక్టర్ కోరారు. అనంతరం మలక్ చించోలి, వంజర్ గ్రామాల వాగు ప్రవాహాలను పరిశీలించి అధికారులకు, ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దారు శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రెండు రోజులు జిల్లా లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : నిన్న రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సిద్ధాపూర్ వాగు ను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ జిల్లాలో నిన్న రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈరోజు ఉదయం జిల్లా ఎస్పీ నిర్మల్ పట్టణ సమీపంలోని సిద్ధాపూర్ వాగును సందర్శించి అక్కడున్న పరిస్థితిని సమీక్షించారు. రాబోయే రెండు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను, సిబ్బందిని సిద్ధం చెయ్యడం జరిగిందనీ, ప్రజలు కూడా గ్రామాలలో/ పట్టణాలలో పాత ఇళు ,, గుడిసెల్లో, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండే వారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. నిర్మల్ రూరల్ ప్రాంతంలోని కౌట్ల (కె) గ్రామంలో 10 పురాతన ఇండ్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని అక్కడున్న పోలీసు అధికారులు,ఎస్పీ దృష్టి కి తీసుకువచ్చారు, వెంటనే జిల్లా ఎస్పీ గారు,వారిని ఆ ఇండ్లల్లో నుండి ఖాళీ చేయించి,అక్కడి నుండి ప్రజలను గ్రామపంచాయతీకి తరలించే విధంగా చర్యలు తీసుకున్నారు. అలాగే స్వర్ణ, కడెం ప్రాజెక్ట్ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువులు కాపరులు అటువైపు గానీ , వాగులు, వంకలు వైపు వెళ్లవద్దని, గ్రామాలలో కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించిచారు. వర్షాల కారణంగా జిల్లా ప్రజలకు ఎస్పీ తగు సూచనలు చేశారు: జిల్లాలో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించగలరు.

1) వర్షానికి తడిసిన విద్యుత్ స్థంబాలను, గోడలను తాకరాదు, వాటికి కరెంట్ షాక్ వచ్చి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.

2) ఇనుప వైర్ లపై గృహిణి లు బట్టలు ఆరవేయరాదు కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉంటుంది.

3) ఇంటి పై కప్పుగా వేసిన ఇనుప రేకులను తాకరాదు.

4) శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ,మట్టీ గోడలు తో ఉన్న ఇళ్ళలో, ఉధృతంగా ప్రవహించే నాలల దగ్గర ఉండే నివాసలలో ఉండకండి,అవి ఊహించని విధంగా కూలిపోయి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.

5) రైతులు మీ వ్యవసాయ బావుల వద్ద ,బోర్ ల వద్ద కరెంట్ పెట్టె ముందు తడిసిన స్టార్టర్ బాక్స్ లను,ఫ్యూజ్ బాక్స్ లను చేతులతో ముట్టుకోరాదు.

6) వరద నీటికి చెరువులు,కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.

7) చిన్నపిల్లలు మరియు ఈత రానివారు ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువు లోకి ఈత కు గాని లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. తల్లిదండ్రులు పిల్లలను బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.

8) వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు

కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి , అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. అని సూచించారు. ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, పట్టణ ఎస్ ఐ సంజీవ్, గ్రామీణ పోలీసు స్టేషన్ ఎస్ఐ లింబాద్రి, ఇంకా ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

# గ్రామీణ ఆవిష్కర్తలకు టీజీఐసీ నుంచి ఇన్నోవేటర్ ఐడి కార్డులు

కరీంనగర్ :అమృత్ తెలంగాణ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) 18 మంది గ్రామీణ ఆవిష్కర్తలకు ఇన్నోవేటర్ ఐడి కార్డులను ప్రదానం చేసింది. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి, ఇన్నోవేటర్లు తమ ఆలోచనలను సాకారం చేసి సమాజానికి అందించిన సానుకూల మద్దతును అభినందించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి (ఐఏఎస్), టీజీఐసీ సీఈఓ మీరాజ్ ఫాహీమ్ తదితరులు హాజరయ్యారు. ఈ ఐడి కార్డులు ఇన్నోవేటర్లకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు, ప్రాధాన్యత కలిగించడంతో పాటు మార్కెట్ అవకాశాలను విస్తరించుకునే వేదికగా ఉపయోగపడనున్నాయి. ఎంపికైన 18 మంది ఇన్నోవేటర్లు తమ సృజనాత్మక ఆలోచనలను విజయవంతమైన సంస్థలుగా రూపుదిద్దారు. వారి ఉమ్మడి కృషి ద్వారా రూ.20 కోట్లకు పైగా ఆదాయం సమకూర్చుకున్నారు. టీజీఐసీ వీరి అభివృద్ధికి తోడ్పడుతూ ఇప్పటివరకు రూ.1.75 కోట్లకు పైగా ఆర్థిక సహాయాన్ని అందించింది. టీజీఐసీ సీఈఓ మీరాజ్ ఫాహీమ్ మాట్లాడుతూ, “మా లక్ష్యం ప్రతి స్థాయిలోనూ ఇన్నోవేటర్లకు తోడ్పాటు అందించడం.

# నేరాలను ప్రవృత్తిగా మార్చుకొని దొంగతనాలు చేస్తున్న ఇద్దరు ముఠా నాయకులు అరెస్ట్.

తెలంగాణ మహారాష్ట్రా లలో తరచూ దొంగతనాలు చేస్తున్న ముఠా నాయకులు.
ఇదివరకే ఇద్దరిపై తెలంగాణ, మహారాష్ట్ర లలో 25 పైగా కేసులు నమోదు.
జిల్లాలో మొట్టమొదటిసారిగా 313 BNS సెక్షన్ వర్తింపు.
దొంగతనాలకు గ్యాంగులను ఏర్పాటుచేసి పదే పదే నేరాలకు పాల్పడుతున్న వారిపై ఈ సెక్షన్ అమలు.
వీరి వద్దనుండి రూ 9500/-నగదు, మూడు మొబైల్ ఫోన్ లు స్వాధీనం.
వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.




మీడియాతో మాట్లాడుతున్న ఆదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి నిందితుల వివరాలు A1) చౌహాన్ రవి, వయస్సు 34, డ్రైవర్, ఆగస్టు 16, 2025న అరెస్టు చేయబడ్డాడు. అలవాటు పడిన నేరస్థుడు మరియు ముఠా నాయకుడు.(అరెస్టు) A2) సుఖ్‌దేవ్ సన్నీ, వయస్సు 25, కూలీ, ఆగస్టు 14, 2025న అరెస్ట చేయబడ్డాడు, ముఠా నాయకుడు.(అరెస్టు) A3) షోహెల్ ఏ షోహెబ్, కె ఆర్ కే కాలనీ (పరారీ). A4) మైకల్వర్ సాయినాథ్: వయస్సు 20,, ఆగస్టు 12, 2025 న PT వారెంట్‌పై హాజరుపరచబడ్డాడు (అరెస్టు). A5)అమ్ము, మహారాష్ట్ర (పరారీ) A 6)కరణ్‌ఏ గజానాద్ కె ఆర్ కే కాలనీ (పరారీ)

వివరాలలో

మావల పోలీసులు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడే కేసును ఛేదించారు, ముఠా నాయకులు మరియు సహచరులను అరెస్ట చేశారు ఆదిలాబాద్, తెలంగాణ మరియు మహారాష్ట్ర లలో వరుస ఇళ్ల దోపిడీలు మరియు దొంగతనాలకు కారణమైన ముఠా నాయకులు మరియు సహచరుడిని మావల పోలీసులు అరెస్టు చేశారని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. మే 8, 2025న ఫిర్యాదుదారుడు టెక్కుల శ్రీనివాస్ ఫిర్యాదు పై దొంగతనం కేసు 198/ 2025 నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా, దర్యాప్తు ప్రారంభంలో ఈ కేసును భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్లు 331(3) మరియు 305 కింద నమోదు చేశారు. మావాలా పోలీస్ స్టేషన్ సీఐ కర్రె స్వామి బృందం దర్యాప్తుకు నాయకత్వం వహించి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, మావల ఎస్ఐ ప్రవీణ్ ఆధ్వర్యంలోని బృందం దర్యాప్తు పూర్తి చేసి కేసును చేదించి నేరాలను ప్రవృత్తిగా మార్చుకొని దొంగతనాలు చేస్తున్న ఇద్దరు ముఠా నాయకులను ముఠా సభ్యులను కనుగొని ముగ్గురిని అరెస్టు చేసి కేసును చేదించడం జరిగింది అని తెలిపారు.



సుఖదేవ్ సన్నీ

ఆగస్టు 12, 2025న, నిందితుడు మైకల్వర్ సాయినాథ్ (A4)ను మరొక కేసులో పిటి (ప్రొడక్షన్ వారెంట్)పై హాజరుపరిచారు.

ఆగస్టు 14, 2025న, విశ్వసనీయ సమాచారం ఆధారంగా, సుఖ్‌దేవ్ సన్నీ (A 2)ను అరెస్టు చేశారు.

ఆగస్టు 16, 2025న, అనగా ఈరోజు ప్రధాన నిందితుడు చౌహాన్ రవి (A1)ను అరెస్టు చేశారు. అతను ఒక ముఠాను నిర్వహిస్తున్నట్లు మరియు ఇతర సభ్యులతో కలిసి దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. దుర్గానగర్ దోపిడీ నుండి దొంగిలించబడిన ఆస్తిని మహారాష్ట్రలోని నాందేడ్‌లో విక్రయించినట్లు అతను వెల్లడించాడు.

వీరిద్దరి వద్ద నుండి ?9,500 నగదు మరియు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

గ్యాంగులను ఏర్పాటు చేసి పదే పదే దొంగతనాలకు పాల్పడుతున్న వారిపై ఏడు సంవత్సరముల వరకు కఠిన శిక్ష కలిగిన BNS 313 సెక్షన్ ను ఈ కేసు నందు ఆదిలాబాద్ జిల్లాలో మొట్టమొదటిసారిగా అమలుచేసి, అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.



చౌహన్ రవి

అదనపు సమాచారం

అరెస్టు చేయబడిన నిందితులు తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాలలో ముఠాలలో కార్యకలాపాలు నిర్వహించే అలవాటు ఉన్న నేరస్థులు.

పోలీసు రికార్డుల ప్రకారం, A 1 వివిధ పోలీస్ స్టేషన్లలో కనీసం 25 ఇతర క్రిమినల్ కేసుల్లో ప్రమేయం ఉంది. A2) సుఖదేవ్ సన్నిపై తెలంగాణ రాష్ట్రంలో 22 కేసులకు పైగా నమోదై ఉన్నాయని తెలిపారు.

ఈ నేరస్థులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన మావల సీఐ, సిసిఎస్ సీఐ, మావల ఎస్ఐలను ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా దొంగతనాలను ప్రవృత్తిగా మార్చుకొని నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. పదేపదే పోలీసు హెచ్చరికలను పెడ చెవిన పెడుతూ నేరాలకు పాల్పడుతున్న వారిపై పిడి యాక్ట్ సైతం నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మావల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# దగ్గరుండి ప్రాణాలను రక్షించి ఆరుగురుని సురక్షితంగా రక్షించిన జిల్లా యంత్రాంగం.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్ మరియు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సురక్షితంగా బాధితులని రక్షించిన డిడిఆర్ఎఫ్ బృందం. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కారణంగా గుడిహత్నూర్ మండలం సీతగొంది గ్రామం జాతీయ రహదారి వద్ద ఓ ఇంటిలో ఉదయం నుండి గాయక్వాడ్ గణేష్ కుటుంబంలోని సభ్యులు ఆరుగురు (ముగ్గురు ఆడవారు, ఇద్దరు మగవారు, ఒక పిల్లవాడు) చిక్కుకోవడంతో, జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా మరియు జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ గారు ఘటన స్థలానికి చేరుకొని డిడిఆర్ఎఫ్ బృందాలను పిలిపి రెస్క్యూ బృందంచే చిక్కుకున్న బాధితులను సురక్షితంగా బయటకు తీశారు.

వారిని వారి కుటుంబ సభ్యులకు ఆదిలాబాద్ కి సురక్షితంగా తరలించే ఏర్పాటు చేయడం జరిగింది.

# మండల స్థాయి ఎఫ్ఎల్ఎం, టిఎల్ఎం మేళాతో విద్యార్థులకు ఉన్నతమైన బోధన

ధర్మారంఅమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎం – టి ఎల్ ఎం మండల స్థాయి మేళా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి అయినాల ప్రవీణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం ఉపాధ్యాయులు ప్రదర్శించిన టిఎల్ఎంలను తిలకించి వారిని అభినందించారు అనంతరం ఉత్తమ టిఎల్ఎంలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అకాడమిక్



మానిటరింగ్‌అధికారి పిఎం షేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర విద్యా వ్యవస్థలో పెద్దపెల్లి జిల్లా ను ముందంజలో ఉండేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు. పెద్దపెల్లి జిల్లాలోని 14 మండలాల్లో మండల స్థాయి మేళాలు నిర్వహించి అందులో ఎంపికైన పాఠశాలలు ఈనెల 20న జరిగే జిల్లాస్థాయ టి.ఎల్.ఎమ్ మేళాలో పాల్గొంటారని తెలిపారు.

# భువనగిరిలో ఘనంగా బోనాల ఉత్సవాలు ప్రారంభం..

భువనగిరి :అమృత్ తెలంగాణ: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ముదిరాజుల ఆధ్వర్యంలో శనివారం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ముదిరాజులంతా ఉదయం 7 గంటల నుండి రాత్రి వరకు అమ్మవారికి బోనాలు సమర్పించారు. హనుమాన్ వాడ, ముదిరాజ్ వాడ, ఆర్.బి నగర్, మాటూరి బస్తి, గాంధీ నగర్, జంఖానగూడ, చావుస్ గల్లి, తాతానగర్, శ్రీరామ్ నగర్, విద్యానగర్ లో ఉన్న భక్తులు డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాలుస్తూ శివసత్తుల నృత్యాలతో బోనాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. మున్సిపల్ శాఖ పారిశుద్ధ్య పనులు విద్యుత్తు సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కిసాన్ నగర్ లోని పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద బోనాల ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బండ ప్రకాష్ పైళ్ల శేఖర్ రెడ్డిలను ఉత్సవ కమిటీ సభ్యులు కొలుపుల వివేకానంద, తుపాకుల శ్రీనివాస్, గుర్రాల శివ గణేష్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఎల్బీనగర్ లోని పెద్దమ్మ దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థల జిల్లా మాజీ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్లు పెంట నరసింహ, ఎనబోయిన ఆంజనేయులు నాయకులు ఇట్టబోయిన గోపాల్, సాధు విజయకుమార్, కొలుపుల హరినాథ్ నీలా శ్రీనివాస్, మేడబోయిన రాము, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీను, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుంభం ప్రత్యేక పూజలు



పట్టణంలో ఎల్బీనగర్ లో, కిసాన్ నగర్ లో పెద్దమ్మతల్లి దేవాలయాల వద్ద నిర్వహించిన బోనాల ఉత్సవంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, ఎనబోయిన జహంగీర్ పాల్గొన్నారు.

# హూవర్డ్ లో కృష్ణాష్టమి వేడుకలు



నిజామాబాద్ :అమృత్ తెలంగాణ: నగరంలోని స్థానిక రోటరీ నగర్ నందు గల హూవార్డ్ పాఠశాలలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించినట్టు ప్రధానోపాధ్యాయులు రత్న తేజ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సంస్థల ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ శశికళ మాట్లాడుతూ ప్రయత్నం ఎప్పటికీ వృధా కాదు వైఫల్యం ఎప్పుడు శాశ్వతం కాదు ఒకసారి చిన్న ప్రయత్నం కూడా పెద్ద విజయాలను అందిస్తుంది అని గీత సారాంశం నుండి సందర్శకులతో పంచుకున్నారు. కృష్ణాష్టమి పురస్కరించుకొని శ్రీకృష్ణుని ,బాలకృష్ణుని, గోపికల వేషధారణలో చిన్నారులు వేదికనీ రంగు రంగుల వస్త్రధారణతో అద్భుతమయంగా చూపులను ఆకట్టుకున్నారు.

అనంతరం విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టివిఆర్ మూర్తి విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు స్వతంత్ర సమరయోధులు ఇతర వేషధారణలో పంపుతున్నందుకు వారి సహకారాలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు

# ఏచూరి సంస్మరణ సభకు హాజరు కానున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ

కామారెడ్డి :అమృత్ తెలంగాణ: ఈనెల 19 మంగళవారం సీపీఐ(ఎం) అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి సంస్మరణ సభ కామారెడ్డి పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో జరుగునుంది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరవుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని పార్టీ కార్యకర్తలు, పార్టీ శాఖ కార్యదర్శులు, సభ్యులు, పార్టీ శ్రేణులు, రైతులు, కార్మికులు, విద్యార్థి యువజనులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకట్ రాములు హాజరవుతున్నారని తెలిపారు. సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు




పార్టీ మార్క్సిస్టు నాయకుడిగా కాకుండా ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలకు ఒక దిక్సూచి లాగా మార్గదర్శిలాగా పనిచేశాడని అన్నారు. దేశం కోసం, దేశ ప్రజలు రైతాంగం, కార్మికుల కోసం ప్రపంచ కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా, సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలను నిర్మించిన వ్యక్తి అన్నారు. భారత పార్లమెంటులో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నాడని గుర్తుచేశారు. పార్లమెంటునను ఉద్దేశించి ఏచూరి చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తుకు, యువతరానికి మార్గదర్శిలాగా పనిచేస్తుందని తెలిపారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని, ఏచూరి కి నివాళులు అర్పించడం అంటే ఆయన చూపిన బాటలో ముందుకెళ్లడమేనని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టులకు భయపడకుండా ఇందిరా గాంధీ ఇంటి ముందు ధర్నా నిర్వహించి జేఎన్యూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాడన్నారు.

# శ్రీకృష్ణ దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



సదాశివ నగర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని కల్వరాల్ గ్రామంలోని శ్రీకృష్ణ దేవాలయాన్ని శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ దేవాలయం ఆలయం ప్రాంగణంలో ఫంక్షన్ హాల్ కు భూమి పూజ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దవత్తున పాల్గొన్నారు. సమూహ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఫంక్షన్ హాల్ నిలుస్తుంది అని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

# హిట్ బ్యూటీ నడుము నాభి అందాలతో మతి పోగొడుతోంది బాబోయ్



ఇచట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి 2022 లో హిట్ 2 తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తమిళ సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు తెలుగు లో మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అందాల ముద్దుగుమ్మ 2018 సంవత్సరంలో ఫెమినా మిస్ ఇండియా గా ఎంపిక అయిన విషయం తెల్సిందే. అందాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు ఎక్కువ శాతం హీరోయిన్స్ గా రాణించలేకపోయారు. కొద్ది మంది మాత్రమే బాలీవుడ్ లో సెటిల్ అయ్యారు. ఇప్పుడు వారిలో మీనాక్షి చౌదరి కూడా నిలిచింది. మీనాక్షి చౌదరి సినిమాల్లో అందాల విందు చేసినా చేయకున్నా సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో అందాల విందు చేస్తూ ఉంటుంది. క్లీ వేజ్ షో మొదలుకుని థైస్ ఎక్స్ పోజ్ చేస్తూ నడుము నాభి అందాలను చూపించే వరకు అన్ని విషయాల్లో కూడా ఆమె ముందు ఉంటుంది అంటూ గత ఫొటోలు చూస్తే అర్థం అవుతుంది. తాజాగా మరోసారి మీనాక్షి ఈ ఫొటోలో నడుము నాభి అందాన్ని చూపిస్తూ కుర్రకారును రెచ్చగొడుతోంది. ఇక ఈ అమ్మడి యొక్క క్లీ వేజ్ షో కు మతిపోయినంత పని అవుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ స్థాయిలో అందాల విందు చేస్తే బాలీవుడ్ లో భవిష్యత్తులో చక్రం తిప్పడం ఖాయం అంటూ మీనాక్షి చౌదరి గురించి నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తమన్నాని ఇంకా వదలట్లేదు..!

బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫాం కొనసాగిస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. అమ్మడు ఇప్పటికి కూడా వరుస సినిమాలు చేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తుంది. త్వరలో ఓదెల 2 తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తమన్నా అటు బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. లేటెస్ట్ గా అమ్మడు బీ టౌన్ క్రేజీ సీక్వల్ లో స్పెషల్ సాంగ్ ఆఫర్ అందుకుందని టాక్. బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. డబ్బు తీసుకుని డేట్స్ ఇవ్వలేదంటూ హీరోపై నిర్మాణ సంస్థ ఫైర్ సౌత్ లో కూడా తమన్నా చాలా స్పెషల్ సాంగ్స్ చేసింది. స్టార్ హీరోయిన్ గా ఉంటూ ఐటం సాంగ్స్ చేసిన హీరోయిన్స్ లో తమన్నా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంది. అదే విధంగా ఇప్పటికీ బాలీవుడ్ లో తమన్నా స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. అజయ్ దేవగన్ రైడ్ 2లో తమన్నా సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుందని తెలుస్తుంది. ఐతే



సినిమాలో ఈ సాంగ్ ను విజయ్ గంగూలి కంపోజ్ చేసినట్టు తెలుస్తుంది. తమన్నా చివరగా బాలీవుడ్ లో స్త్రీ 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. రైడ్ 2 లో మరోసారి అమ్మడు తన సాంగ్ తో సర్ ప్రైజ్ చేయనుంది. రైడ్ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆ సినిమా సీక్వె తో మరో క్రేజీ అటెంప్ట్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాను రాజ్ కుమార్ గుప్తా డైరెక్ట్ చేశారు. సినిమా మే 1న రిలీజ్ ప్లాన్ చేశారు. రైడ్ సినిమాను తెలుగులో రవితేజ మిస్టర్ బచ్చన్ గా రీమేక్ చేశాడు. కానీ ఆ సినిమా తెలుగు ఆడియన్స్ ని మెప్పించలేకపోయింది. ఐతే రైడ్ 2 సినిమాను తెలుగులో రీమేక్ చేసే ఛాన్స్ లు ఉన్నాయా అంటే కష్టమే అన్నట్టు పరిస్థితులు కనబడుతున్నాయి. ఐతే రిలీజ్ తర్వాత నిజంగానే పాయింట్ బాగుంటే సినిమా చేసే ఛాన్స్ లు ఉండొచ్చు. ఇక కెరీర్ పరంగా తమన్నా మాత్రం వచ్చిన ఏ చిన్న ఛాన్స్ ని వదలట్లేదు. ఐతే కెరీర్ ఇలా ఉంటే అమ్మడు పర్సనల్ లైఫ్ లో రియల్ జోడీని ఫిక్స్ చేసుకుందని వార్తలు రాగా.. మళ్లీ వారి మధ్య దూరం పెరిగిందని టాక్. ఏది ఏమైనా 20 ఏళ్లుగా నటిగా తనను తాను ప్రూవ్ చేసుకుంటూ సక్సెస్ ఫుల్ కెరీర్ సాగిస్తుంది తమన్నా.

# సెల్ఫీ క్వీన్ ఊర్వశి భంగిమ కిల్లింగ్

ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. నిరంతరం ఏదో ఒక ప్రత్యేక విషయంతో ఊర్వశి వార్తల్లో నిలుస్తోంది. ఇంతకుముందు వివాదాస్పద వ్యాఖ్యలతో లేదా ఐటమ్ నంబర్లతో వెబ్ లో చర్చగా మారింది. ఇటీవల వరుస ఫోటోషూట్లతో చర్చల్లోకొస్తోంది. తాజాగా ఊర్వశి రౌతేలా తన బిజీ షెడ్యూల్ నుండి కొంత సమయం తీసుకుని పేదలకు ఆహారం అందించే ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. ఆకలితో ఉన్నవారికి జిలేబీ వడ్డిస్తున్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. ఊర్వశి భారీ సంఖ్యలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసింది. ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. ఊర్వశి నాభి అందాలను ఆవిష్కరించిన తీరు ఆకట్టుకోగా పలుచోట్ల ముత్యాలతో అలంకరణ మతులు చెడగొట్టింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. డాకు మహారాజ్ విజయంతో ఊర్వశి ప్రస్తుతం మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ వెల్కమ్ 3 తో బిజీగా ఉంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో అక్షయ్ కుమార్, రవీనా టాండన్, దిశా పటాని, సునీల్ శెట్టి, లారా దత్తా, బాబీ డియోల్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, పరేష్ రావల్, అర్షద్ వార్సీ, రాజ్‌పాల్ యాదవ్, జానీ లివర్, శ్రేయాస్ తల్పాడే, తుషార్ కపూర్



తదితరులు నటిస్తున్నారు. ఈ సిరీస్ లో మొదటి చిత్రం దీని తర్వాత 2015లో వెల్కమ్ బ్యాక్ వచ్చింది. దీనితో పాటు ఊర్వశి వివేక్ చౌహాన్ నటించనుంది.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..



! అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com